క్లుప్తంగా

డీఎస్పీకి సన్మానం

పాలమూరు: ఇటీవల మహబూబ్‌నగర్ డీఎస్పీగా బాధ్యతలు తీసుకున్న వెంకటేశ్వర్లును మంగళవారం స్థానిక కార్యాలయంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ నటరాజ్, వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్యాముల్, రమణయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.

నేడు విద్యుత్ అంతరాయం

దేవరకద్ర: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం సాయంత్రం 4 గంటల నుంచి విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ సత్యయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 132 కేవీ సబ్ స్టేషన్ మరికల్‌లో మరమ్మతు కారణంగా సరఫరా నిలిపి వేస్తున్నట్లు వివరించారు. తిరిగి 4.30 గంటలకు విద్యుత్ పునరుద్ధరణ ఉంటుందని.. మండల ప్రజలు సహకరించాలని కోరారు.

నాలుగు రోజుల్లోనే తహసీల్దార్ బదిలీ

నవాబుపేట: తహసీల్దార్ నాన్యనాయక్ బదిలీ అయ్యారు. నవాబుపేటకు ఆయన ఈ నెల 20న బదిలీపై వచ్చారు. కాగా ఈ నెల 24నే మరోచోటకు బదిలీ అయ్యారు. అయితే విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తి కావటంతో బదిలీ అయినట్లు తెలిసింది.

ఆలయ కమిటీ సభ్యురాలిగా సురేఖ

గండేడ్: పరిగి వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యురాలిగా పట్లోళ్ల సురేఖ నియమితులయ్యారు. వచ్చే నెలలో బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో కొత్త కమిటీని నియమించగా ఆమెకు అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అల్ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్‌బాబా మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వ గ్రీవెన్స్‌లో దేశ ప్రధానికి విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

చేవెళ్ల సభకు తరలిన నాయకులు



గండేడ్/మహమ్మదాబాద్: రెండు గ్యారెంటీల అమలులో భాగంగా చేవెళ్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభకు గండేడ్, మహమ్మదాబాద్ మండలాల నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. పార్టీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, కేఎం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భజనకు ఏర్పాట్లు



స్టేషన్ మహబూబ్‌నగర్: అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం కొత్తగంజ్ బ్రిడ్జి పక్కన నీలకంఠస్వామి ఆలయంలో 50వ ఇంటింటా భజన-మన ఇంట్లో భజన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు దేవాలయంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 5 గంటలకు కాషాయ ధ్వజారోహణ, గోపూజ, అఖండ జ్యోతి ప్రజ్వలన, 6 గంటలకు నీగానమే నా ప్రాణం అఖండ భజన ప్రారంభం, సాయంత్రం 6 గంటలకు భజన ముగింపు, 6.30 గంటలకు పడిపూజ నిర్వహించనున్నారు. సమితి జిల్లా అధ్యక్షుడు సీమ నరేందర్ మాట్లాడుతూ ఇప్పటికీ 49 బుధవారాలు కార్యక్రమాన్ని నిర్వహించామని వివరించారు.

లోక్ అదాలత్ వినియోగించుకోవాలి

మక్తల్: రాజీతోనే సమస్యలు పరిష్కరించుకోచ్చని సీఐ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని లోక్ అదాలత్ వచ్చేనెల 9న ఉంటుందని, పట్టణ పరిధిలోని రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతోపాటు, భూ తగాద కేసులు, వివిధ కుటుంబ సంబంధిత కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గం ఉంటేనే రాజమార్గం ఉంటుందని అన్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

మరికల్: రేషన్‌కార్డులు ఈకేవైసీ చేసుకోవడం కోసం రెండురోజుల మాత్రమే అవకాశం ఉందని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ముకుందారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వరకు చివరి అవకాశమని, వెంటనే సంబంధిత రేషన్ దుకాణాలకు వెళ్లి త్వరగా చేయించుకోవాలని తెలిపారు.

లక్ష్యం వైపు అడుగులు వేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: లక్ష్యం వైపు అడుగులు వేయండి.. విజయం అదే వరిస్తుందని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్రలో కౌకుంట్ల, చిన్నచింతకుంట, దేవరకద్ర మండలాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ తరగతులలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. లక్ష్య సాధన కోసం విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు. పరీక్షలంటే భయం వీడాలని సూచించారు. తాను పదో తరగతి వరకు చిన్నచింతకుంట మండలంలో.. ఆ తరువాత ఉన్నత చదువులు హైదరాబాద్‌లో పూర్తిచేశానని వివరించారు. నియోజకవర్గంలో విద్య, వైద్యం అందరికీ అందించాలనేదే తమ ధ్యేయమన్నారు. విద్యార్థులు సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గ, మండల స్థాయిలో ర్యాంకులు సాధించే పదో తరగతి విద్యార్థులకు బహుమతులను అందజేస్తామన్నారు. ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న ఎన్‌ఆర్‌ఐలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధిలోకి తెస్తామన్నారు. సమావేశంలో ఎన్‌ఆర్‌ఐ గోపీనాథ్‌రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, ఇంపాక్ట్ మోటివేటర్ రవీంద్రధీర, పార్టీ అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కోన రాజశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గోపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని హెచ్‌ఎం అబ్దుల్‌హక్, నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి విన్నవించారు. మంగళవారం దేవరకద్రకు వచ్చిన ఎమ్మెల్యేకు వారు పలు సమస్యలను తెలిపారు. కాగా త్వరలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

నవాబుపేట: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఎంతో ప్రయోజనమని జీహెచ్‌ఎంలు నాగ్యనాయక్, ధశరథ్‌నాయక్, జహీర్ అక్తర్ అన్నారు. మంగళవారం నవాబుపేటలో మండలంలోని తొమ్మిది ప్రభుత్వ జెడ్పీ పాఠశాలలు, రెండు ప్రైవేట్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కాగా ప్రభుత్వ విద్యార్థులు ఆయా పాఠశాలల్లో టాపర్‌గా నిలిచి మంచి మార్కులు సాధిస్తే మండల కేంద్రంలోని గీతాంజలి ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ఉచితంగా చదవచ్చని కరస్పాండెంట్ జహీర్ తెలిపారు. అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. మాజీ సర్పంచ్ గోపాల్, సీఆర్‌పీ జనార్దన్ తదితరులు ఉన్నారు.



దేవరకద్రలో ప్రేరణ తరగతులకు హాజరైన మూడుమండలాల విద్యార్థులు, తదితరులు



నవాబుపేటలో విద్యార్థులకు అవగాహన సదస్సు

మునిరంగస్వామి జాతర పోస్టర్ విడుదల



వాల్ పోస్టర్లతో నాయకులు

అడ్డాకుల: భూత్పూర్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీమునిరంగస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు ఈనెల 29 నుంచి మొదలు కానున్నాయి. జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు పూర్తి చేశారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆలయం వద్ద టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి విడుదల చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 29న స్వామి వారి ఊరేగింపు, మార్చి 1న రథోత్సవం, 2న శకటోత్సవం, 3న పుట్టసేవ, 4న స్వామి వారి ఉత్సవాలు, 5న కల్యాణోత్సవం, 6న పల్లకీసేవ, 7న అవభృత అభిషేకంతో ఉత్సవాలను ముగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ పార్టీల నాయకులు గోవర్ధన్‌గౌడ్, విజయ్‌గౌడ్, గడ్డం నాగమ్మ, నారాయణగౌడ్, మురళీధర్‌గౌడ్, యాదయ్య, బోరింగ్ నర్సిములు, బ్రహ్మయ్య, రత్నం, తిరుపతయ్యగౌడ్, రాకేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు



నవాబుపేట: మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం డీసీసీ అధికారప్రతినిధి దుశ్యంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన రాజేష్, శివరాములు, మణికంఠ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, ఖాజా, అజహార్‌ఆలీ, భూపాల్‌రెడ్డి, శ్రీహరి, శ్రీను, నీల్యానాయక్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

‘ఎన్టీఆర్’లో సైన్స్ దినోత్సవం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వి/జ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఇందులో విద్యార్థులు ఆటోమెటిక్ లైట్ సిస్టం, సోలార్, విండ్ పవర్ ఉత్పత్తి, హైడ్రాలిక్ బ్రిడ్జి సిస్టం వంటివి నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెస్ పోటీలు

కళాశాలలో మంగళవారం చెస్ పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఇక నుంచి డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కప్ పేరుతో ఏటా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

ఎంవీఎస్‌లో..

ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వకృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ పద్మావతి, కోఆర్డినేటర్ హరిప్రసాద్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలు తిలకిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

సత్యేశ్వర ఆశ్రమంలో దుస్తుల పంపిణీ



జడ్చర్ల టౌన్: ప్రపంచ ఎన్‌జీఓ దినోత్సవం, టైలర్స్ డే పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని సత్యేశ్వర ఆశ్రమంలో మానసిక దివ్యాంగులకు ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలమణి దుస్తులను పంపిణీ చేశారు. ఒంటరి మహిళకు కుట్టుమిషన్ అందించారు. ఆశ్రమ నిర్వాహకులు చిత్తనూరి రామకృష్ణ, సొసైటీ సభ్యులు శిరీష, విజయలక్ష్మి, సుమతి, గోనెలరాధాకృష్ణ పాల్గొన్నారు.

స్నేహితుడి జ్ఞాపకార్థం పలకలు




మహమ్మదాబాద్: మండల కేంద్రానికి చెందిన నీరటి మహేశ్ జ్ఞాపకార్థం అతడి స్నేహితులంతా కలిసి మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలకు పలకలు పంపిణీ చేశారు. అనంతరం స్నేహితుడి సమాధి వద్ద నివాళి అర్పించారు. శివకుమార్, రాజశేఖర్, చందుగౌడ్, కుమార్ యాదవ్, బస్వంత్, శ్రీను, గూళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ప్రతిష్ఠాపన మహోత్సవాలు



పట్టువస్త్రాలతో భక్తులు



అమ్మవారు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం రవీంద్రనగర్‌లోని పోచమ్మదేవి (శీతలాదేవి) ఆలయంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో శిఖర కలశ, నాగదేవత ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం సవత్స గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవాచనం, దీక్షాధారణ, పంచగవ్యప్రాశన, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, ప్రధాన కలశస్థాపన, సాయంత్రం మంగళహారతి పూజలు నిర్వహించారు. అదే విధంగా పోచమ్మ దేవాలయం నుంచి కమిటీ తరపున శ్రీఎల్లమ్మ దేవాలయం, శ్రీవాసవీ ఆలయం, తోట మైసమ్మ ఆలయం, చౌడేశ్వరి దేవాలయం, మల్లమ్మ దేవాలయం, అంబాభవానీ ఆలయాలకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం వేదపారాయణం, జలాధివాస ఉత్థాపన, పోచమ్మదేవికి చండీహోమం, శిఖర కలశాలు, నాగుల ఊరేగింపు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు కనికె శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులు వేదవ్రత్, కోశాధికారి బుట్ట ఆనంద్‌కుమార్, అర్చకులు గంగాపురం రామకృష్ణశర్మ పాల్గొన్నారు.



అడ్డాకులలో ఉపాధ్యాయులైన విద్యార్థులు



రాజాపూర్‌లో



పాతమొల్లగరలో

ఉపాధ్యాయులైన విద్యార్థులు

సాక్షినెట్‌వర్క్: జిల్లాలోని పలు పాఠశాలల్లో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చిన వారు బహుమతులు గెలుచుకున్నారు. అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా మౌనిక, కలెక్టర్‌గా వెన్నెల, డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీవల్లి వ్యవహరించారు. హెచ్‌ఎం జ్యోతి బహుమతలు అందజేశారు. దేవరకద్ర మండలంలోని లక్ష్మీపల్లి ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్‌గా అభిషేక్, డీఈఓగా సహస్ర, ఎంఈఓగా అశ్వినికుమారి, సీఎంఓగా రోహిత్, హెచ్‌ఎంగా బాలకృష్ణ, నోడల్ అధికారిగా ప్రశాంతి, వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, బాసిద్, కల్పన, వెంకట్‌రాములు బహుమతులు అందజేశారు. రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీహెచ్‌ఎంగా నరేష్, డీఈఓగా సిరివెన్నెల, ఆర్‌జేడీగా చంద్రశేఖర్, సీఈఓగా నిశాంత్, కలెక్టర్‌గా సబా బేగం వ్యవహరించారు. హెచ్‌ఎం ఆనంద్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాతమొల్లగర ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎంగా కీర్తన, ఉపాధ్యాయులుగా భానుప్రియ, స్వరూప, లక్ష్మి, సుచిత్ర వ్యవహరించారు. హెచ్‌ఎం మహమ్మద్ అలీ, ఉపాధ్యాయులు పారిజాత, కనకమ్మ పాల్గొన్నారు.



లక్ష్మీపల్లిలో

రవిదాస్ రచనలతో సమాజానికి మేలు



రవిదాస్‌కు నివాళిలు అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

జడ్చర్ల టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం హిందీ విభాగం ఆధ్వర్యంలో ప్రసిద్ధ కవి, సంఘ సంస్కర్త సంత్ రవిదాస్ సాహిత్యంపై మంగళవారం విద్యార్థులతో చర్చాగోష్ఠి నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రారంభించారు. సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేశారు. రవిదాస్ రచనలు సమాజానికి మేలు చేస్తున్నాయని.. సామాజిక అసమానతలు రూపుమాపడానికి ఉపయోగం పడుతున్నాయని అన్నారు. డా.నరసింహ్మారావు కల్యాణితోపాటు విద్యార్థులు, తదితరులు అభిప్రాయాలను వెల్లడించారు.

మార్మోగిన శివనామస్మరణ



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

రాజాపూర్: మండల పరిధిలోని చొక్కంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమాలింగేశ్వర, శివాలయ నవగ్రహ ఆలయాల ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా మంగళవారం భక్తుల శివనామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. మొదటిరోజు దోండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యురెడ్డిచే వేదపండితులు గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రశన, రక్షాబంధనము, ఆచార్యాధి రుత్విక్ వరుణం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా బాగ్మార్‌సాబ్ ఉర్సు



ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని బాగ్మార్‌సాబ్ దర్గా ఉర్సు మంగళవారం వైభవంగా నిర్వహించారు. గంధోత్సవాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి దర్గాలో చాదర్లు, పూలు సమర్పించి ప్రత్యేక ఫాతేహాలు ఇచ్చారు. ఉర్సు వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా దర్గా నిలుస్తుందన్నారు. తన హయాంలో దర్గా అభివృద్ధికి రూ.25లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రహెమాన్, నాయకులు మహమూద్‌అలీ సనా, మోసీన్, సుల్తాన్, ఇబ్రాహీం, వాజిద్, శ్రీనివాసులు, నవకాంత్, భాస్కర్, హారూన్, ఎజాజ్ మిర్జా తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అడ్డాకుల: భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల కులస్తులకు శ్మశానవాటిక ఏర్పాటు చేయాలని మంగళవారం భూత్పూర్‌లో తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సుమారు 60 కుటుంబాలు ఉన్నాయని, గ్రామ శివారులో తమకు శ్మశానవాటిక లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. గ్రామ శివారులో శ్మశానవాటికకు అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాగరాజు, శ్రీశైలం, ప్రసాద్, మహేష్, శ్రీనివాసులు, శేఖర్, మన్నెంకొండ, నర్సిములు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

మిడ్జిల్: మండల కేంద్రంలోని కస్తూర్బాలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమకు పాఠశాలతో ఉన్న అనుబంధం గుర్తు చేసుకుని కంటతడి పెట్టారు. అనంతరం డ్యాన్స్‌లతో అలరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గౌస్, ప్రత్యేకాధికారిణి కవిత, గ్రామ పెద్దలు జహంగీర్, పర్వతాలు, హరిగౌడ్, శివ, కృష్ణ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై సూచనలు



మాట్లాడుతున్న వైద్యాధికారి శివకాంత్

మిడ్జిల్: మార్చి 3 నుంచి కొనసాగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి శివకాంత్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఆరోగ్య సిబ్బందికి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలకు కార్యక్రమం నిర్వహణపై పలు సూచనలు చేశారు. మొదటి రోజు కేంద్రాల్లో, రెండో, మూడో రోజు ఇంటింటికి తిరిగి చుక్కలు వేయాలని సూచించారు. సూపర్‌వైజర్ మరియమ్మ సిబ్బంది పాల్గొన్నారు.